# ప్రజారోగ్యం పట్టని ప్రభుత్వం

**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గందె మాధవి**

**నవతెలంగాణ- కరీంనగర్‌టౌన్**

జిల్లాకేంద్రంతో పాటు జిల్లావ్యాప్తంగా విష జ్వరాలు, డెంగ్యూ విస్తరించి ప్రభుత్వాస్పత్రుల్లో రోగుల సంఖ్యపెరుగుతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గందె మాధవి అన్నారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్లేట్‌లెట్స్ మిషన్ బాగు చేయించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో ఒక్కొక్కరు రూ.40 వేల నుంచి లక్షకు పైగా ఖర్చు పెడుతున్నారని ఆవేదన చెందారు. మంత్రులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో రిబ్బన్ కత్తిరించేందుకే వస్తున్నారని ఆరోపించారు. విషజ్వరాల బారిన పడిన వారికి వసతులు కల్పించాలనే ఆలోచన లేకపోవడం బాధాకరమన్నారు. నగర సమస్యలపై చర్చించేందుకు సర్వసభ్య సమావేశం పెట్టాలంటే జంకుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచిన సునీల్‌రావు ఆ పార్టీ అధ్యక్షుడిని విమర్శించడం దుర్మార్గమన్నారు. కార్పొరేటర్ పదవికి ఆయన రాజీనామా చేసి విమర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్, సతీష్‌రావు, కాంతయ్య, రవీందర్, సురేందర్, రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాధవి

## వాసన్ ఐకేర్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



గ్రామస్తులకు మందులు అందజేస్తున్న వైద్యులు, సర్పంచ్

**నవతెలంగాణ-తిమ్మాపూర్**

మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో బుధవారం కరీంనగర్ వాసన్ ఐకేర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటివైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు జ్యోతి గ్రామంలోని వంద మందికి ఉచితంగా పరీక్షించి మందులు అందజేశారు. గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ మెంగని రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసన్ ఐకేర్ సిబ్బంది రాజు, లక్ష్మన్, ఉపసర్పంచ్ కవ్వంపల్లి అంజయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్‌రావు, వార్డుసభ్యులు రమేష్, కొమురయ్య, ప్రభాకర్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**సైదాపూర్ :** మండలంలోని ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమారం, వెన్నంపల్లి, ఎక్లాస్‌పూర్, వెన్కెపల్లి, సైదాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఎస్‌ఓ ఇంద్రాసేనారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఆయన వెంట వెన్నంపల్లి సహకార సంఘం సీఈఓ మల్లారెడ్డి తదితరులున్నారు.

## సీసీకెమెరాల ఏర్పాటుకు విరాళం



చెక్కును అందిస్తున్న అంజయ్య

**గంగాధర :** మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో సీసీకెమెరాల ఏర్పాటు కోసం మాజీ సర్పంచ్ ఆకుల అంజయ్య రూ. 10,000 వేలను ఎస్ఐ స్వరూప్‌రాజ్‌కు బుధవారం అందించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమని అంజయ్యను ఎస్ఐ అభినందించారు. ఈయనను ఆదర్శంగా తీసుకుని సమాజ రక్షణ కోసం నేను సైతం అంటూ ముందుకు రావాలన్నారు.

# దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

**రాష్ట్ర అధ్యక్షుడు నక్క రాజేందర్‌రావు**

**నవతెలంగాణ - మంకమ్మతోట**

టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు నక్క రాజేందర్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమ సమయంలో మాల, మాల ఉపకులాలు కీలక పాత్ర పోషించాయని వారిని ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నాయన్నారు. అనంతరం మాల మహానాడు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దుంపల జీవన్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాల మాలతి, వెంకటేశ్, ఆకాష్, తుంగ బాబు, రాజేశ్, శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న నక్క రాజేందర్

# ఆత్మవిశ్వాసంతో ఇంటర్వ్యూలను జయించొచ్చు



మాట్లాడుతున్నఅంతర్జాతీయ నైపుణ్య శిక్షకురాలు రేవతి రురగ

**నవతెలంగాణ- తిమ్మాపూర్**

ఆత్మవిశ్వాసంతో, నిజాయితీతో ఇంటర్వ్యూలను జయించొచ్చని అంతర్జాతీయ నైపుణ్య శిక్షకురాలు రేవతి తురగ అన్నారు. మండలంలోని రామక్రిష్ణకాలనీలోగల జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన బహుళజాతి సంస్థల మౌఖిక పరీక్షలను ఎదుర్కో వడం ఎలా ? అనే అంశంపై శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. విద్యార్థులద్వారా అక్టివిటీస్ చేయించి విద్యార్థుల్లో దాగి ఉన్న ఏకాగ్రత స్పందన, చురుకుదనం వంటి అంశాలను పరిశీలించారు. ఇంటర్వ్యూలో ఎలా సమాధానం చెప్పాలో సూచించారు. బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు పొందక పోవడానికి ప్రధాన కారణం మౌఖిక పరీక్షలను ఎదుర్కోవడం తెలియకపోవడమేనని కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు అన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని ఇంటర్వ్యూలోని మెలకువలు నేర్చుకొని ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ట్రేనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి విశ్వ ప్రకాష్‌బాబు, యం.మహేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లారెల్‌లో ఇంట్రోమ్యారల్



మార్చ్ ఫాస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు

**నవతెలంగాణ - కలెక్టరేట్**

నగరంలోని లారెల ఉన్నత పాఠశాలలో ఇంట్రో మ్యారల్ స్పోర్ట్స్‌ను నవంబర్ 2017ను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలకు దాదాపు 500 మంది విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ లోని పాల్గొని అందరినీ అలరించారు. అనంతరం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల కరస్పాడెంట్ బీవీ రావు, ప్రిన్సిపాల్ బీ మంజుల, ఏఏఓ కేకే, ప్రైమరీ శ్రీఫ్రాన్సిస్ వీజే ప్రారంభించారు.

## 17న చలో ఢిల్లీ

**నవతెలంగాణ - మంకమ్మతోట**

నవంబర్ 17న ఢిల్లీలో బహిరంగ సభను నిర్వహించనున్నట్టు న్యూ ఇండియా పార్టీ జిల్లా అధ్యక్షుడు జేవీ రాజు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో పేదరికం నిరుద్యోగం, అసమానతలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అశోక్, నాయకులు వెంకన్న, రాజేశం, రవి, శంకర్‌బాబు తదితరులున్నారు.

# ప్రజ్ఞతోనే అసలైన ప్రగతి




మాట్లాడుతున్న మధుసూధన్‌రెడ్డి

**నవతెలంగాణ- తిమ్మాపూర్**

ప్రజ్ఞతోనే ప్రగతికి బాటలు వేయొచ్చని శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్ఎమ్‌డీ కాలనీలోగల శ్రీచైతన్య ఎంబీఏ కళాశాల సమావేశ మందిరంలో బుధవారం ప్రజ్ఞ -2017 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఉన్నత విద్యను అభ్యసించే యువతీ యువకులు పాఠ్యాంశాలతో పాటు సమకాలిన సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. విజ్ఞానమే శక్తి అనే నానుడిని నిజం చేస్తూ అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో రాణించాలన్నారు. ఈ సందర్భంగా బిజ్ క్విజ్‌లో పాల్గొని విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డాక్టర్ కె. నీలిమా, అధ్యాపకులు రాంనరేష్, యశోద, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు కార్డుల పంపిణీ

**నవతెలంగాణ -సైదాపూర్**

రైతులు మార్కెట్‌లో పత్తి అమ్ముకోవటానికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు కాటన్ కార్డులను దుద్దెనపల్లి సర్పంచ్ సోమరపు రాజయ్య బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు కాటన్ కార్డులతో మార్కెట్‌కు పత్తి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్డు ఐదు సంవత్సరాల వరకు పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టెల రవీందర్, రైతు సమన్వయ కమిటీ జిల్లా మెంబర్ తాటిపల్లి యుగేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజేందర్, ఎఈవో గజానంద్, రైతులున్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE AT KARIMNAGAR**

**O.S. No. 92 of 2015**

Between :
Manchala Sanjeev ...Plaintiff
AND
Sardar Haricharan Singh & 3 others. ...Defendants

To.
D2] Pullyala Vanitha, W/o. Ram Reddy, age 30 years, Occup: Housewife, R/o. H.No. 10-3-345/B, Vidyanagar locality of Karimnagar town and district.
D3] Chetti Srinivas S/o. Narayana age 45 years, Occup: Govt. Servant, R/o. H.No. 8-3-175/2, Bhagathnagar locality of Karimnagar town and district.

WHREAS the above named Plaintiff has filed the above Suit for declaration of title, recovery of possession and mandatory injunction with respect to schedule property and also filed an I.A. for ad-interim injunction against you and you are evading the summons and notices issued by the Court severally

Take Notice that the above suit and I.A. Stands posted on 06-11-2017 at 10-30 A.M. for your appearance and counter. If any failing which the matter will be decided in your absence.

**// BY ORDER OF THE COURT //**
**P. SAJAN KUMAR**
Advocate
B.Sc., L.L.B.,
#7-2-117, Mankammathota,
KARIMNAGAR-505 001.

**పాస్‌పోర్ట్ పోయినది**

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కొండపాక గ్రామానికి కోట రామ్‌గోపాల్‌రెడ్డి S/o. లక్ష్మారెడ్డి కి చెందిన పాస్‌పోర్ట్ తేది: 24/09/2017 రోజున హుజురాబాద్ నుండి కొండపాకకు RTC బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు పోయినది. దొరికిన వారు ఈక్రింది సెల్ నెంబర్ కు ఫోన్ చేయగలరు. 9849489373.